క్లుప్తంగా

పథకాలు బీసీలకు అందేలా కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజగోపాలాచారి

ఏలూరు (టూటౌన్) : సంక్షేమ పథకాలను బీసీలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి, గౌరవ అధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ సూచించారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా అసోసియేషన్‌కు పలువురు బీసీ నాయకులు నియమించారు. సంఘం ఏలూరు అర్బన్ యువజన విభాగం అధ్యక్షుడిగా జరజాపు రఘు, కార్యదర్శిగా ఈదలాడ ఉమామహేశ్వరం అర్బన్ ఉపాధ్యక్షులుగా బాయి వెంకటరావు, కొండల ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అబ్బిరెడ్డి రంగ ముత్యాలును నియమించారు.

చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలి



విద్యార్థులకు బాక్సులు పంపిణీ చేస్తున్న మేయర్ దంపతులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యార్థులంతా చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతులు సూచించారు. శ్రీపంచమి పర్వదినం సందర్భంగా గురువారం స్థానిక పాతబస్టాండు సెంటర్‌లోని పాండురంగ స్వామి దేవస్థానంలో సరస్వతి దేవి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ దంపతులు మాట్లాడుతూ తోటి విద్యార్థులతో పోటీ పడి చదివి ఉన్నత స్థానాలను లక్ష్యంగా చేసుకొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. తొలుత విద్యార్థులు సరస్వతి దేవికి విద్యార్థులు కుంకుమ పూజలు చేశారు. విద్యార్థులకు మేయర్ దంపతులు ప్యాడ్‌లు, పెన్నులు, బాక్సులు పంపిణీ చేశారు. కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, ఆలయ కమిటీ చైర్మన్ గుత్తుల బాలా త్రిపుర సుందరి పాల్గొన్నారు. కార్యక్రమాలను సీహెచ్ చిన నాగేశ్వర రావు పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు నార్త్ సెక్షన్ అశోక్ నగర్, సంతోష్ నగర్ సబ్ స్టేషన్ల పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు, లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అశోక్ నగర్, సంతోష్ నగర్, ఆర్ఆర్‌పేట, విజయవిహార్ సెంటర్, రమామహల్ సెంటర్, సుబ్బమ్మదేవి స్కూల్ సెంటర్, పోలీస్ క్వార్టర్స్, కలెక్టరేట్ కాంపౌండ్, కలెక్టర్ కార్యాలయం వెనుక ఏటిగట్టు రోడ్డు, కొత్త బస్టాండ్ సెంటర్, కొత్తపేట, ఫైర్‌స్టేషన్ సెంటర్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. అలాగే శనివారపు పేట సబ్‌స్టేషన్ పరిధిలో బెనెలా చర్చ్, గాంధీబొమ్మ సెంటర్, పిండిమర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

నగరంలో కాంగ్రెస్ పాదయాత్ర



పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏలూరులో ఆ పార్టీ నాయకులు గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఈ నెల 26 నుంచి మార్చి 26 వరకు చేయిచేయి కలుపుదాం రాహుల్ గాంధీని బలపరుద్దాం అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు, చేయిచేయి కలుపుదాం కార్యక్రమ ఇన్‌చార్జి చైతన్య రెడ్డి మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలి

పెదపాడు: గ్రామ సచివాలయల్లో సమస్యలను పరిష్కరించేదిశగా అడుగులు వేయాలని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ రైతు కమిటీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు సూచించారు. సచివాలయాల పెదపాడు మండల కన్వీనర్‌గా నియమితులైన అక్కినేని గోపీచంద్ర దుర్గాప్రసాద్ తదితరులు కొఠారును మర్యాదపూర్వకంగా కలిశారు.

గృహనిర్మాణ శాఖ శకటం



దిశ పోలీస్ స్టేషన్ శకటం



విద్యాశాఖ శకటం





మొదటి స్థానంలో నిలిచిన విద్యాశాఖ శకటానికి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆర్జేడీ మధుసూదనరావు

అలరించిన ప్రదర్శనలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యాశాఖ శకటానికి మొదటి స్థానం లభించింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా, ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్/ఏలూరు

విద్యార్థినుల నృత్య ప్రదర్శన



దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- జేసీ అరుణ్‌బాబు, మేయర్ నూర్జహాన్
- ఘనంగా గణతంత్ర దినోత్సవం

ఏలూరు టౌన్: దేశ ప్రగతిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్‌చార్జి కమిషనర్ అరుణ్‌బాబు అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. నగరమేయర్ షేక్ నూర్జహాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతిపిత గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును వేడుకగా నిర్వహిస్తున్నామని, నాటి త్యాగధనుల పోరాట ఫలితంగానే నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు. డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



కార్పొరేషన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన జేసీ అరుణ్‌బాబు, మేయర్ నూర్జహాన్

వారి జీవితాలు స్ఫూర్తిదాయకం

దేశానికి స్వాతంత్య్రం కోసం ప్రాణ త్యాగం చేసిన వారి జీవితాలు స్ఫూర్తిదాయకమని ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి అన్నారు. స్థానిక ఇడా కార్యాలయంలో ఈశ్వరి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలంతా దేశ అభివృద్ధి, సమైక్యతకు పాటుపడాలని కోరారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఇడా పీఓ సురేఖ, డీఈ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

వివిధ సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో..

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎంహెచ్ఏ హాలులో హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘ యాజమాన్య కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వర రావు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండా ఆవిష్కరణ చేశారు. సంఘ నాయకులు మజ్జి కాంతారావు, కేబీ రావు, లంకా వెంకటేశ్వర్లు, శలా కోటి వీరయ్య, రేవూరి శివప్రసాద్, బీవీ సుబ్రహ్మణ్యేశ్వర రావు, సంకు సురేష్, గాదంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. రామకృష్ణాపురంలోని సాహిత్య మండలిలో సాహిత్య మండలి ఉపాధ్యక్షుడు గరికపాటి కాళిదాసు జెండా ఎగురవేశారు. వి.ప్రభాకరం, వల్లకవి శ్రీనివాసరావు, సీహెచ్ వెంకట్రావు, సాహిత్య మండలి ప్రధాన కార్యదర్శి పుల్లాభొట్ల పురుషోత్తం పాల్గొన్నారు. నగరానికి చెందిన ది ఏలూరు కోఆపరేటివ్ హౌస్ మార్ట్‌గేజ్ సొసైటీలో ఆ సంఘ అధ్యక్షుడు గురజాడ శ్రీకాంత్ జాతీయ జెండా ఎగురవేశారు. సొసైటీ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

బహుమతి ప్రదానం

ఏలూరు (టూటౌన్): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్రంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో వ్యాసరచన, క్విజ్ వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు హెచ్ఎం రాజశేఖర్ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం చేశారు. బీజేపీ పశ్చిమ మండల అధ్యక్షుడు నడపన దాన భాస్కరరావు, మేకల శ్రీకృష్ణ దేవరాయలు తదితరులు పాల్గొన్నారు.





ఇడా కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన చైర్‌పర్సన్ ఈశ్వరి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్, సత్రంపాడు హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు అందజేసిన దృశ్యం

- జ్యూట్ మిల్లు సెంటర్‌లో జాతీయ జ్యూట్ కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసీ) అధ్యక్షులు పులి శ్రీరాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కోరాడ రాము, నాయకులు పాల్గొన్నారు.
- గస్‌బజారులో చర్మకారుల సంక్షేమ సంఘం, గస్ బజార్ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుక నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ పొలిమేర హరికృష్ణ హాజరై మాట్లాడారు. అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జిజ్జువరపు ప్రసాద్, వలపుల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం కావాలి

ఏలూరు రూరల్: అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీడీఓ బి.ప్రణవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు మాట్లాడారు. ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు అందుకున్న ఎంపీడీఓ ప్రణవి, సూపరింటెండెంట్ సుజాత, ఏపీఓ కిషోర్‌ను అభినందించారు. కోటేశ్వర దుర్గాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ వర్రి లక్ష్మీదుర్గ, వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ బిల్డింగ్‌లో..

ఏలూరు(మెట్రో): గణతంత్ర దినోత్సవాన్ని జిల్లా ఖజానా, ప్రభుత్వ బీమా, ఆడిట్ శాఖల అధికారులు, ఉద్యోగులు సమక్షంలో ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ బిల్డింగ్‌లో ఘనంగా నిర్వహించారు. టి.కృష్ణ, డిప్యూటీ డైరెక్టర్, ఖజానా శాఖ ప్రభుత్వ బీమా శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డి.అశోక్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఖజానా ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కప్పల సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో..

ఏలూరు (టూటౌన్): ఏలూరు కోటదిబ్బలోని ఎస్ఆర్ వన్ వద్ద ది.జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుక నిర్వహించారు. జాతీయ పతాకాన్ని యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.అప్పలరాజు, బత్తిన ఆంజనేయులు, ఎమ్మెస్ బాజీ, షేక్ మస్తాన్, షేక్ ఉమర్, డి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు

కష్టజీవులకు అండగా ఉంటాం



స్వర్ణోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికీ సంక్షేమ ఫలాలు అందించాలనే ఉన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం శ్రమిస్తున్నారనీ, దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలు ఏపీలో అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు పవర్‌పేట కొప్పులవెలమ సంక్షేమ సంఘం భవనంలో ఏలూరు ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వర్ణోత్సవ వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాని హాజరై మాట్లాడారు. కష్టజీవులందరికీ మేలు చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కార్మికుని కుటుంబానికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గతంలో ఏలూరులో ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ సంక్షేమ భవనానికి 300 గజాల స్థలం కేటాయించానని గుర్తుచేశారు. భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అసోసియేషన్ నాయకులు జ్ఞాపికను బహూకరించి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, వైఎస్సార్‌సీపీ నాయకులు పొరిపిరెడ్డి నాగేశ్వరరావు, నున్నా కిషోర్, పొలిమేర హరికృష్ణ, కొల్లిపాక సురేష్, అసోసియేషన్ నాయకులు భాస్కరరావు, బాబ్జీరావు, జి.రూపేంద్ర, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ బంగ్లాలో ఎట్ హోం





ఎట్‌హోం కార్యక్రమంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, వీణానాదం చేస్తున్న జిల్లా సహకార అధికారి ప్రవీణ

ఏలూరు (మెట్రో): గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎట్‌హోమ్ కార్యక్రమం చక్కని ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. పలువురు జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. వీరిని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, సతీమణి మానస ఆహ్వానించారు. జిల్లా సహకార అధికారి టి.ప్రవీణ వీణానాదంతో అలరించారు. నృత్య కార్యక్రమాలు, హౌసీ, పాటల పోటీలతో అధికారులు సరదాగా గడిపారు. ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు, రెవెన్యూ అధికారి ఏవీ సత్యనారాయణమూర్తి, ఎస్ఈబీ జాయింట్ డైరెక్టర్ ఎన్.సూర్యచంద్రరావు, సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర, ట్రైనీ కలెక్టర్ అపూర్వ భరత్, డీఎఫ్ఓ రవిచంద్ర ధామ, ఆర్‌డీఓ కె.పెంచల కిషోర్, పీఆర్ఎస్ ఈ.చంద్ర భాస్కరరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, జెడ్పీసీఈఓ కె.రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ మధుసూదనరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఏవీఆర్ మోహన్, డీఈఓ ఎం.మధుసూదనరావు, డ్వామా పీడీ పి.రాంబాబు, పశుసంవర్ధక శాఖాధికారి నెహ్రూబాబు, డీఎస్ఓ సత్యనారాయణరాజు, డీపీఓ మల్లికార్జునరావు, ఎంహెచ్ఓ డాక్టర్ నాగేశ్వర రావు, సెట్‌వెల్ సీఈఓ మెహ్రరాజ్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కృపవరం తదితరులు పాల్గన్నారు.



కేంద్రం విధానాలపై అన్నదాతల ఆగ్రహం

ఏలూరు (టూటౌన్): కేంద్రంలో మోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిపలక్ష రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం నుంచి పాత బస్టాండ్ మీదుగా జూట్ మిల్లు సెంటర్, ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతు సంఘాల నాయకులు మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు. పంట రుణాలు మాఫీ చేయాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని, కేంద్రం విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించొద్దని, సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో మరణించిన రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్నేని నాగేంద్రనాథ్, జెట్టి గురునాథరావు, డేగా ప్రభాకర్, యు.వెంకటేశ్వరరావు, ఆర్.లింగరాజు, బండి వెంకటేశ్వరరావు, షేక్ బాషా, తలారి ప్రకాష్, దంతా కృష్ణ, కె.అప్పారావు, నిమ్మగడ్డ నర్సింహా, కుంజం రామారావు తదితరులు మాట్లాడారు.



ఏలూరులో ప్రదర్శన చేస్తున్న అఖిల పక్ష రైతు సంఘాల నాయకులు

ఏలూరు క్లబ్ కార్యవర్గ ఎన్నిక

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు క్లబ్‌కు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఉదయం క్లబ్ ఆవరణలో క్లబ్ జనరల్ బాడీ సమావేశంలో 2023వ సంవత్సరానికి ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా కిలారు ప్రభాకరరావు, కార్యదర్శులుగా కొమ్మిన రామకృష్ణ, ఏబీవీఎస్ రామ ప్రసాద్, సభ్యులుగా కాకర్ల శివరావు, కండెపు బాబూరావు, ఘంటా అరుణ్ కుమార్, గుత్తా వెంకటేశ్వర రావు, వేగుంట నాగేంద్ర రావు, చలసాని శ్రీధర్, చక్కా రాజారావు, కటకంశెట్టి విభీష రావు, ఉడా దుర్గా రాం ప్రసాద్ ఎన్నికయ్యారు.